# Workshop on Disaster Management at AIIMS Bibinagar.

నమస్తే తెలంగాణ

## విపత్తులు ఎదురైనప్పుడు సమాజానికి సమర్థవంతంగా సేవలందించాలి

- ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా




విపత్తు నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న అభియాన్ కమిటీ సభ్యులు

బీబీనగర్, మార్చి 20 : విపత్తులు ఎదురైనప్పుడు సమాజానికి సమర్థవంతంగా సేవలందించాలని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో స్వచ్ఛతా అభియాన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం విపత్తు నిర్వహణపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా అభియాన్ కమిటీ సంసిద్ధత, ప్రతిస్పందన సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో మూడు రోజుల విపత్తు నిర్వహణ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించామన్నారు. సుమారు 45మంది అధ్యాపకులు, నర్సింగ్ అధికారులు ఈ సమగ్ర శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు. విపత్తు నిర్వహణ సమయంలో అత్యవసర పరిస్థితులను అనుకరించడానికి శిక్షణతో సహా ఆచరణాత్మక సెషన్లపై అవగాహన కల్పించామన్నారు. ఆకస్మిక పరిస్థితులు ఏర్పడినప్పుడు హాస్పిటల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ కోసం ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ విశాఖ జైన్, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

21/03/2025 | Yadadri | Page : 4
Source : https://epaper.ntnews.com/

ఈనాడు
epaper.eenadu.net

# ఎయిమ్స్‌లో విపత్తు నిర్వహణపై కార్యశాల

బీబీనగర్, న్యూస్‌టుడే: స్వచ్ఛతా అభియాన్ కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ ఎయిమ్స్‌లో విపత్తు నిర్వహణపై కార్యశాల మూడు రోజులపాటు నిర్వహించారు. విపత్తుల సమయంలో రోగుల జాబితాలు రక్షించడంలో సంస్థాగతంగా ప్రతిస్పందించాల్సిన వ్యవస్థలను బలోపేతం చేయడాన్ని వివరించారు. ఎయిమ్స్‌ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జైన్ వర్క్‌షాప్‌లో మార్గనిర్దేశం చేశారు. విభిన్న అంశాలపై ప్రతిభావంతులైన సుమారు 45 మంది అధ్యాపకులు, శ్యామల ప్రశాంత్, నర్సింగ్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

EENADU
e Classifieds

Date : 21/03/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 02